# విశాఖ సాగరతీరాన ఆకట్టుకున్న నేవీ..నావికాదళం రిహార్సల్స్











## భారత రాష్ట్రపతికి ఘనస్వాగతం





## సీఎం చంద్రబాబు కి ఘన స్వాగతం పలికిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐ.ఎఫ్.ఆర్.) కార్యక్రమాలలో పాల్గొనేందుకు మంగళవారం రాత్రి వాయుమార్గం ద్వారా విశాఖ నగరానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పుష్పాలను అందించి ఘన స్వాగతం పలికారు.



## మాధవధారలో పలు దేవాలయాలను సందర్శించిన సింహాచలం ఈవో

మాధవధార, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త




మాధవధారలో గల సింహాచలం దేవస్థానం ఉప దేవాలయాలు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయాలు సింహాచలం ఈఓ వెంకట్రావు మంగళవారం సందర్శించారు. ఆయనకు భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ ఘనంగా స్వాగతం పలికారు. ఈవో చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రంతో అర్చకులు సత్కరించి, వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న సౌకర్యాలను పరిశీలించారు. దేవస్థానం నుంచి అనుమతి కల్పిస్తే దాతల సహాయంతో ఆలయాలను అభివృద్ధి చేస్తామని దాతలు ముందుకు వస్తున్నారని అర్చకులు ఈవో దృష్టికి తీసుకెళ్లారు.

## 86 శాతం మంది పిల్లలకి నులిపురుగుల మందులు పంపిణీ

పద్మనాభం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళ వారం మండలంలో 86 శాతం మంది పిల్లలకి నులిపురుగుల మాత్రలను వేసినట్లు రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విద్యాధికారి లీలాప్రసాదు చెప్పారు. మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఈ మాత్రలు వేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రేవిడి వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీటీసీ ఎ.గంగరాజు, సర్పంచ్ కర్రి వెంకటరమణ, హెచ్ ఎం విజినిగిరి శంకరరావు విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వేసారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 13వ వార్డులో నులిపురుగుల మందులు పంపిణీ

ఆరిలోవ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా జీవీఎంసీ 13వ వార్డులో అన్న క్యాంటీన్ దగ్గర గల అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో ఒక సం. నుండి 19 సం. వరకు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగుల సంక్రకణతో పిల్లలో పోషకాహార లోపం, రక్తహీనత ఏర్పడి నీరసంగా ఉంటారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారని. ఈ సమస్యలు తలెత్తకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లి అప్పారావు, పాడి కళ్యాణి, బలస రమ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

33/11కేవీ ఆరిలోవ సబ్స్టేషన్ పరిధిలో 11కేవీ హనుమంతువాక ఫీడర్కి సంబంధించిన పనులు చేపట్టడంతో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు చినగదిలి, పెద గదిలి,కమర్షియల్ టాక్స్ ఆఫీస్ ఏరియా,జూవినల్ కోర్ట్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు జోన్3 ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్,బి.సింహాచలం నాయుడు ఒకప్రకటనలో తెలిపారు.

## వార్నింగ్ లెటర్లను ఉపసంహరించుకోవాలి

- స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి అఖిలపక్ష కార్మిక సంఘాల హెచ్చరిక

గాజువాక,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు జారీ చేసిన వార్నింగ్ లెటర్లను యాజమాన్యం తక్షణమే ఉపసంహరించుకోవాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్మృత్యాంజలి పార్కు వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. ఉత్పత్తి ఆధారంగా కార్మికుల జీతభత్యాల చెల్లింపులు చేపట్టడం దుర్మార్గమని నాయకులు ధ్వజమెత్తారు. రీజనల్ లేబర్ కమిషనర్ డీపీఈ ఆదేశాలను సైతం యాజమాన్యం బేఖాతరు చేస్తోందని విమర్శించారు. దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా, ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకుండా శాంతియుతంగా నిరసన తెలిపిన కార్మికులకు మెమోలు, వార్నింగ్ లెటర్లు ఇవ్వడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. సమ్మె నోటీసును ముందే నిబంధనల ప్రకారం ఇచ్చామని, అయినా యాజమాన్యం మొండిగా వ్యవహరించడం సరికాదని వారు పేర్కొన్నారు. వార్నింగ్ లెటర్ల విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని యాజమాన్య ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు డి.ఆదినారాయణ, పి.వి.రమణమూర్తి, జె.అయోధ్యరామ్, దొమ్మేటి అప్పారావు, దాసరి సురేష్ బాబు, యు.రామస్వామి, జె.రామకృష్ణ, ఎల్.వి.రమణ, డొక్కా నర్సింగరావు, పి.శ్రీనివాసరాజు, నగేష్‌తో పాటు వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రూ.35 లక్షలతో బోనిరామునేనిపేట రోడ్డు నిర్మాణం

ఆనందపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండలంలోని బోని రామునేనిపేట రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దీంతో బోని పంచాయితీ శివారు గ్రామమైన రామునేనిపేట, కుసులు వాడకు అనుసంధానం ఏర్పడి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఇందుకోసం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో రూ.35 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర నాగవంశం సంఘం డైరెక్టర్ సురాల సత్య వరప్రసాద్ రావు, బుగత ప్రకాష్ రావు, కనకల దుర్గారావు, బోని అప్పలరాజు పాల్గొన్నారు.

## పాపహోమ్ బాలురకు పుట్టినరోజు వేడుకలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త




రిజర్వ్ బ్యారెక్స్ పోలీస్ క్వార్టర్స్ లో గల పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ (పాపహోమ్)లో ఆశ్రయం పొందుతున్న బాలురు డి కారుణ్య, డి అరవింద్, ఆర్ వరుణ్, జి నిఖిల్ లకు ఘనంగా పుట్టినరోజు వేడుకలను ఆచార్య జిఎస్ఎన్ రాజు గారి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సులర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు ప్రసంగిస్తూ పాపాహోమ్ లో ఆశ్రయం పొందుతున్న ప్రతి విద్యార్థి బాగా చదువుకుని అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు తదుపరి విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు . పాపహోమ్ ద్వారా బాలురు మరియు బాలికల కోసం చేపడుతున్న సేవలను ప్రశంసించి కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాపాహోమ్ ఉపాధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, కోశాధికారి రమేష్ చంద్ జైన్, మీడియా ఇంచార్జ్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, భారత్ వికాస్ పరిషత్, లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాపహోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ఫలితాలలో విద్యార్థులకు సత్కారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



జేఈఈ ఫలితాలలో ఉత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను మేళతాళాలతో ఊరేగించి అనంతరం ద్వారకా నగర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్టేట్ అకడమిక్ హెడ్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ జేఈఈ, నీట్ ఫలితాలలో ఎప్పుడు తమ సంస్థ ముందంజలో ఉంటుందని అదే పంథాలో ప్రస్తుతం 2026 జేఈఈ ఫలితాలలో కూడా ఉత్తమ పర్సంటైల్ సాధించారని తెలిపారు. ఫలితాలలో ఆకాష్ విశాఖకు చెందిన పలువురు విద్యార్థులు 99 పర్సంటేజ్ మించి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఈశ్వరి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మెమెంటోలు పుష్ప మాలలతో సత్కరించి అభినందించారు.

## విశాఖలో 72 గంటలు రెడ్ జోన్ - డ్రోన్లకు సంపూర్ణ నిషేధం

- ఐఎఫ్ఆర్, మిలాన్, ఐయాన్స్‌కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్ నేపథ్యంలో పోలీసుల హెచ్చరిక

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)




నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు"ఐఎఫ్ఆర్, మిలాన్, ఐయాన్స్ కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్" నేపథ్యంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ఈ మేరకు నగరంలో డ్రోన్ కెమెరాలు వినియోగించే వారికి విశాఖపట్నం పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు.ఫిబ్రవరి 17 ఉదయం 6 గంటల నుంచి ఫిబ్రవరి 20 ఉదయం 6 గంటల వరకు మొత్తం 72 గంటలపాటు నగరంలో తాత్కాలికంగా"రెడ్ జోన్" అమల్లో ఉంటుందని ప్రకటించారు. ఈ పరిమితి ఐఎన్ఎస్ డేగ నుంచి ది పార్క్ వరకు 5 కిలోమీటర్ల పరిధిలో వర్తించనుంది. ఈ కాలంలో ఆ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రోన్ కెమెరాలు ఎగరవేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతర్జాతీయ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు, ఫోటోగ్రఫీ సంస్థలు, ఈవెంట్ నిర్వాహకులు సహకరించాలని కోరారు.డ్రోన్ యజమానులు తక్షణమే ఈ ఆదేశాలను పాటించి, భద్రతా ఏర్పాట్లకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన మహా శివరాత్రి మహోత్సవాలు.. అలరించిన బుర్రకథ

ఆరిలోవ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం, మహా శివరాత్రి మహోత్సవాలు ఆలయ ముఖ్యులు ధూళి రఘు, అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు, కార్యదర్శి బొట్ట రమణ ఆధ్వర్యంలో ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో నరసన్నపేట వాస్తవ్యులు శాంతారావు బృందం వారిచే ఏర్పాటు చేసిన బుర్రకథ ప్రేక్షకులను అలరించింది. కథకుడు శాంతారావు స్టేజ్ పై తనదైన రీతితో కామెడీ పంచలతో అలరించడంతో ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వుకున్నారు. శివపార్వతుల కళ్యాణం, మహాశివరాత్రి పర్వదినం విశిష్టను బుర్రకథ ద్వారా తెలియజేశారు. అనంతరం వైకాపా నాయకులు గొలగాని శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి బుర్రకథ బృందాన్ని సాలువాళ్లతో సత్కరించి సన్మానించారు.

## పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆనందపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



పోస్టాఫీస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని విశాఖ నార్త్ సబ్ డివిజన్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోస్టాఫీస్ ( ఐ పీ ఓ )జి.జగదీశ్వరరావు చెప్పారు. మంగళవారం రెడ్డిపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో గల మండలంలోని కుశులువాడ, శిర్లపాలెం పోస్టాఫీస్ పరిధిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు పోస్టాఫీస్ ద్వారా అందిస్తున్న పొదుపు పథకాలపై ఇంటింటికి వెళ్లి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఐపీఓ మాట్లాడుతూ పోస్టల్ ద్వారా అందిస్తున్న ఆడపిల్లల కోసం అత్యధిక వడ్డీ అందించే సుకన్య సమృద్ధి యోజన పథకం, 60 ఏళ్లు పైబడిన వారికి సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, త్రైమాసిక వడ్డీ చెల్లింపులతో కూడిన ఉత్తమ పథకం, మహిళల కోసం ప్రత్యేకంగా రెండేళ్ల కాలపరిమితితో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం అందుబాటులో ఉన్నాయన్నారు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, గురుకిసాన్ వికాస్ పత్ర, నెలవారీ ఆదాయం పథకం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, దీర్ఘకాలిక పన్ను రహిత పెట్టుబడి, పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం, పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ పథకం గురించి వివరించారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేల్ వర్సీల్ కొ య్యాన సురేష్, కుసులవాడ, శిర్లపాలెం,గొట్టిపల్లి బీపీఎంలు కె .ప్రసన్న, టి. అచ్యుత తరావు, ఎస్ వై ఈ డి, నూరజహాన్, అసిస్టెంట్ బి పి యం డబ్బీరు శ్రీనివాసరావు రెడ్డిపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో శతశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

ఆనందపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ సూచించారు. అయన మంగళవారం గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి ప్రీ ఫైనల్ సోషల్ పరీక్షను పర్యవేక్షించి పరీక్ష జరుగుతున్న తీరును చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని సబ్జెక్టుల అసెస్ మెంట్ పుస్తకాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలిచ్చారు. పాఠశాలలో జరుగుచున్న ముస్తాబు కార్యక్రమాన్ని, పిల్లలు తయారుచేసిన సైన్సు ప్రాజెక్టులను, పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి కనకేశ్వరరావుతో పాటు మిగతా ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు అందించారు.

## సింహాచలం దేవస్థానంలో ఈఓ ఆకస్మిక తనిఖీ

సింహాచలం, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకటరావు మంగళవారం దేవస్థానంలోని వివిధ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో ఆగమ పాఠశాల, రవాణా విభాగం మరియు వెంకటేశ్వర స్వామి దేవాలయ పరిసరాలను పరిశీలించిన ఆయన, భక్తులకు మరియు విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. లోపాలను తక్షణమే సరిదిద్దాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. వేద విద్యార్థులకు వంటశాల బస్టాండ్ వద్ద ఉండటంపై ఈఓ అభ్యంతరం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే వంటగది ఏర్పాటు చేయాలని, మెరుగైన ఆహారం అందించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల కోసం అదనపు స్నానపు గదులు, లాకర్లు, వాటర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. హైస్కూల్ మరియు నాదస్వరం విద్యార్థులకు నిర్ణీత సమయానికి నాణ్యమైన ఆహారం అందించాలని, వేదవి ద్యార్థులకు వడ్డించే అన్నప్రసాదం విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. శ్రీదేవి కాంప్లెక్స్ మరియు స్వామివారి కైంకర్యాలకు పూలు అందించే ఖిపూలతోటఖికు నీటి ఎద్దడి లేకుండా చూడాలని, అవసరమైతే కొత్త బోర్ వెల్స్ వేయాలని సూచించారు. డౌన్‌హిల్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ మరియు రోడ్డు ప్రారంభంలో స్పష్టమైన డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, బోర్డులకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని ఆదేశించారు. కార్యాలయ గేటు వద్ద సెక్యూరిటీ గార్డులు విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని, శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని కఠినంగా నిరోధించాలని సూచించారు. అలాగే, మరమ్మతులో ఉన్న బస్సును ఫిబ్రవరి 19లోపు అందుబాటులోకి తీసుకురావాలని, పాత వాహనాల వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని రవాణా విభాగాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈఓ జె. వెంకటరావు మాట్లాడుతూ, దేవస్థాన ప్రతిష్టకు భంగం కలగకుండా ప్రతి విభాగం బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు.

## వెంకటాపురం పంచాయతీ సిబ్బందిపై ఎంపిడీఓ రూపేష్ ఆగ్రహం

పద్మనాభం,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండలంలో వెంకటాపురం గ్రామంలో రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండడంతో ఎంపిడీఓ కె రూపేష్ పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన గ్రామ పారిశుధ్యంపై ఆకస్మిక తనిఖీ చేసారు. అయితే గ్రామంలో ప్రతి వీధిలోను రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండడం గుర్తించారు.ఈ మురుగునీరు వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ఆయన సిబ్బందిపై మండిపడ్డారు. రోడ్లపై మురుగునీటిని ఎప్పటికప్పుడు తొలగించేటట్లు చూడాలని సిబ్బందిని, అలాగే రోడ్లపైకి మురుగునీటిని వదులుతున్న ఇంటి యజమానులను, హెచ్చిరించారు.అలాగే వెంకటాపురం పాండ్రంగి గ్రామాలలో ఖాళీగా ఉన్న పారిశుధ్య కార్మికుల పోస్టులకి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఛలో విజయవాడకు తరలివెళ్లిన ఉపాధ్యాయులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 17న తలపెట్టిన ఛలో విజయవాడ రణ భేరి 2.0 కార్యక్రమానికి రాజవొమ్మంగి మండల యు.టి.ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గొలగాని శ్రీను, కానెం శ్రీను అధ్యక్షతన భారీగా ఉపాధ్యాయులు తరలివెళ్లారు. కానెం శ్రీనివాస్ మాట్లాడుతూ 29 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్ డి.ఎలు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిలు చెల్లింపులకు రూట్ మ్యాప్ ను ప్రకటించాలని అన్నారు. హెల్త్ కార్డులు, మెడికల్ బిల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సిపిఎస్ రద్దు చేయాలన్నారు. మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, మొదలగు సమస్యల పరిష్కారానికి ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు గొలగాని శ్రీను, కానెం శ్రీను కోశాధికారి టీవీ ఎల్ఎన్ మూర్తి, కె.రమేష్ బాబు, చెన్నంశెట్టి చిట్టిబాబు, నీలాద్రి రాజుబాబు, మిరియాల రమేష్‌బాబు దాసరి పైడిమల్లి, తీగల బొజ్జియ్య, లింగేటి గంగరాజు, కె.అప్పలరాజు, కె.లింగారెడ్డి, మహిళ అసోసియేట్ కె.లోవరాజు, టి.ఎల్ ప్రసన్న. బి.ఎస్ ఆర్ ప్రసాద్. జి. ఝాన్సీరాణి, టి.వి.వి సత్యనారాయణ, సి హెచ్ రామకృష్ణ, బి.బుజ్జిబాబు. పి.మంగాదేవి, ఎ.చిన్నమ్మాయి, జె.వెంకటలక్ష్మి, పి.రామకృష్ణ, ఎన్.రామ చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాపరిషత్ పాఠశాల కంటినిజెంట్ వర్కర్ మృతి పట్ల సంతాపం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 47 సం. పాటు కంటిని జెంట్ వర్కర్‌గా పనిచేస్తున్న కోనేటి వెంకట్రావు మహాశివరాత్రి రోజు రాత్రి జడ్డంగిలో ఇంటి వద్దే మరణించారు. వెంకట్రావు మృతి పట్ల హెచ్. యం.ఐ.డి.కె.వి. ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు చోడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు . జడ్డంగి ఉన్నత పాఠశాలలో నెలకు రూ. 12 లు జీతంతో పని చేస్తూ, ఇప్పుడు నెలకు రూ. 29, 222లు నెలసరి వేతనం స్థాయికి వరకూ వచ్చారు. ఉద్యోగం పర్మినెంట్ కాలేదు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, టిడిపి నాయకులు గణజాల తాతారావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు వాసంశెట్టి గంగాధర్, మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, మండల కో అప్షన్ సభ్యులు అడపా కామేశ్వరావు, సింగిరెడ్డి రవి, పలువురు వెంకట్రావు మృతి పట్ల సంతాపం తెలిపారు.

## రాజవొమ్మంగి లక్ష్మణబాబులు గుడి వద్ద అన్న సంతర్పణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



లాగరాయి గ్రామంలో గల లక్ష్మణ బాబులు గుడి వద్ద మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రతీ రోజు పూజలను చేస్తున్నారు. మంగళవారం గ్రామానికి చెందిన పొట్టబోయిన శ్రీనివాస్ దొర, యూత్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణను నిర్వహించారు. భక్తులు బారీగా ఆలయానికి తరలివచ్చి అన్నప్రసా దాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ పండా నరేష్ (వైస్. ప్రెసిడెంట్), సొర్లం. రాజేంద్రప్రసాద్ (యూత్ లీడర్), పూసం సత్తిబాబు, దట్టెం శ్రీనువాసు, పండా రాంబాబు, పూసం పైడియ్య , పాము మాధవన్ (పీసా జనరల్ సెక్రటరీ), కుంజం రాజన్న దొర , బచ్చుల నాగార్జున, యూత్ పాల్గొన్నారు.

## మన్యం వీరుడు విగ్రహాన్ని తుప్పల్లో వదిలివేసి నిర్లక్ష్యంపై నిరసన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విప్లవ వీరుడు మన్యం వాసుల ఆరాధ్యుడు అల్లూరి సీతారామ రాజు విగ్రహాన్ని తొలగించారు. ఆ విగ్రహాన్ని సిబ్బంది తాత్కాలికంగా తుప్పల్లో వదిలివేశారని మంగళవారం కొండపల్లి వాసులు పీసా కమిటీ ఉపాధ్యక్షులు కోటం వెంకటేశ్వరరావు నిరసన కార్యక్రమాన్ని చేశారు. కొండపల్లి జనసేన పార్టీ ఇన్ చార్జి పరిశిక సుమంత్ మాట్లాడుతూ అల్లూరి విగ్రహానికి అవమానం జరిగిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి ప్రక్కనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వార్డ్ మెంబరు పరిశిక సత్యనారాయణ అన్నారు. ఈకార్యక్రమంలో కోటం వెంకటేశ్వరరావు, పరిశిక సుమంత్, పరిశిక సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్డంగి శివాలయం వద్ద భజన కార్యక్రమం.. అన్నసమారాధన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద మంగళవారం సాయంత్రం జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి భజన బృందం వారు భజనలను చేశారు. సింగిరెడ్డి మల్లికార్జునరావు, సుంకర సత్తి బాబు, నక్కా గోవింద్, మీనవల్లి రాజబాబు, పాలు బాబు, చిట్రా శ్రీనివాసరావు, పొన్నాడ సూరిబాబు, అడపా సాయికృష్ణ, మార్నీడి తరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో 1500 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మూడో రోజు కూడా ప్రభుత్వ ఉచిత వైద్య శిభిరాన్ని డా.పావని ఆధ్వరంలో నిర్వహించారు. సోమవారం జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కో అప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైస్సార్సీపీ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆధ్య రమేష్ సిద్ధాంతి కాళ్ళకూరి రామాంజ నేయులు (రాంబాబు), గుడివాడ రాజేష్‌లు సంయుక్తం గా అన్నసంతర్పణను ఏర్పాటు చేశారు. మూడు వేల మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా.పావని ఆధ్వర్యంలో రెండో రోజు వైద్యశిభిరాన్ని కొనసాగించారు. ఎంపి హెచ్.ఇ.ఓ గొడుగు నాగవాసు, హెచ్. విలు నీలాద్రి లక్ష్మి, భూముల వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, ఏ.ఎన్.ఎం.లు., ఆశ వర్కర్స్ రోగులకు సేవలను అందించారు. డ్రైవర్ ప్రకాష్ అంబులెన్సును వైద్య శిభిరం వద్ద అందుబాటులో ఉంచారు.

## అందుబాటులో మందులు ఆయుష్మ వైద్యుడు విజయ్ భాస్కర్



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)

ఆయుస్సు విభాగం ద్వారా మందులు అందుబాటులో ఉన్నాయని వైద్య నిపుణులు విజయ్ భాస్కర్ తెలిపారు. స్థానిక ఆయుస్సు విభాగ ఆసుపత్రి లో మంగళవారం ఆయన మాట్లాడారు. సాధారణ వ్యాధులతోపాటు కిడ్నీ సంబంధిత, గ్యాస్ట్రబుల్, మహిళల వ్యక్తిగత వ్యాధులు, మలబద్ధకం, కీళ్ల నొప్పుల వంటి వ్యాదులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కేరళ రాష్ట్రం నుంచి రాష్ట్రానికి ఆయా వ్యాధుల సంగ్రమణకు సంబంధించి మందులు ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఆయా వ్యాధులకు గురైన గిరిజనులు ఆసుపత్రిలో సందర్శించి వైద్యం సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

## 28న చింతపల్లి వైటిసిలో జాబ్ మేళా

కొయ్యూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 28న చింతపల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్ భవనంలో స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ను మండలంలోని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగపరచుకొని, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఎంపీడీవో కోరారు. ఇదిలా ఉండగా రైతు సేవాకేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే నిర్ణీత గడువు ముగియనున్నందున, గ్రామాలలో ఇంకా ధాన్యం గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని, రైతు సేవా కేంద్రాలలో ధాన్యం విక్రయించుకోవాలని ఎంపీడీవో సూచించారు.

## యుటిఎఫ్ రాష్ట్రస్థాయి రణభేరి ధర్నాలో అడ్డతీగల ఉపాధ్యాయుల భాగస్వామ్యం

అడ్డతీగల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రణభేరి ధర్నాలో అడ్డతీగల మండలం నుండి 57 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శుల నాయకత్వంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆర్థిక, సేవా సంబంధిత సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కొత్త పి.ఆర్.సి కమిషన్‌ను వెంటనే నియమించి, 29 శాతం మధ్యంతర ఉపశమనం (ఐ ఆర్) ప్రకటించాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించిన ఇతర సమస్యలను కూడా ప్రాధాన్యంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో యుటిఎఫ్ జిల్లా ఆడిటర్ మంగరాజు, జిల్లా కౌన్సిలర్లు చిన్నబాబు దొర, నాగ శిరీష, మండల అధ్యక్షులు గాంధీ రెడ్డి, రాఘవులు తదితర నాయకులు పాల్గొన్నారు. అడ్డతీగల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు కూడా ధర్నాలో చురుకుగా పాల్గొని తమ హక్కుల సాధనకు సంఘీభావం ప్రకటించారు.

## నులి పురుగుల నివారణతోనే మానసిక ఎదుగుదల ఎంపీడీవో ప్రేమ్ సాగర్

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)



నులి పురుగుల నివారణతో పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు సాధ్యపడుతుందని స్థానిక ఎంపీడీవో ప్రేమ్సాగర్ చెప్పారు. మండలంలో నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం మంగళ వారం జరిగింది. బాలికల ఆశ్రమ పాఠశాలలో నులి పురుగుల మందుల నివారణ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. శరీరంలో నులి పురుగుల ఎదుగదలతో మానసిక సమస్యలు తలెత్తుతా యని అన్నారు. 19 ఏళ్లలోపు బాల, బాలికలు అందరూ మందులను వేసుకోవాలని ఆయన సూచించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, వైద్యాధికారిణి అంభిక, పీహెచ్ఎన్ విజయరత్న కుమారి, ఆరోగ్య సహాయకులు స్వామి, ఎంఎలెచ్పీ శిరిష ఏఎన్ఎం ఉమా, కార్యకర్త మేరి పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త



జాతీయ నులిపురుగులు నివారణా దినోత్సవంలో భాగంగా మంగళవారం జడ్డంగి పిహెచ్ సి డా. నాగార్జున, డా. పావని ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జడ్డంగి పిహెచ్ సి పరిధిలో గల 40 అంగన్వాడీ కేంద్రాలు, 40 పాఠాశాలల్లో 2- 19 సం. లోపు వయస్సు గల 2,198 మందికి ఆల్బం డిజల్ మాత్రలను వేయాల్సి ఉండగా, 1,992 మందికి ఆల్బం డిజల్ మాత్రలను వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డా. పావని, డా. నాగార్జున, ఎం.పి. హెచ్. ఇ. ఓ. గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మి, భూముల వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, కోన్ల రాజబాబు, సింగిరెడ్డి పద్ధరాజు, యం.ఎల్.హెచ్.పి.లు, 36 మంది ఆశ వర్కర్స్, 40 మందిఅంగన్వాడీ వర్కర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి డా.సుష్మ ఆధ్వర్యంలో 36 పాఠశాలలు, 3 కాలేజీలు, 40 అంగన్వాడీ కేంద్రాలు పరిధిలో 4,146 మంది మాత్రలు వేసుకోవాల్సి ఉండగా 4128 మందికి ఆల్బండిజల్ మాత్రలను వేయించారు. కార్యక్రమంలో డా. సుష్మ, హెచ్. వి. పద్మావతి, అప్పలనర్స, హెచ్. ఎస్. శ్రీధర్, పి. హెచ్. ఎన్. రత్నమ్మ, ఏ. ఎన్. యంలు, ఉపాధ్యాయులు, యం. ఎల్. హెచ్. పి. లు, అంగన్వాడీ వర్కర్స్, ఆశవర్కర్స్ పాల్గొన్నారు. లాగరాయి పి. హెచ్. సి పరిధిలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో గల 587 మందికి ఆల్బండిజల్ మాత్రలను వేయించడం జరిగిందని డా. శరత్ చంద్ర తెలిపారు. కార్యక్రమంలో డా. శరత్ చంద్ర, హెచ్. వి రమాబాయి, హెల్త్ అసిస్టెంట్స్ రామిరెడ్డి, రాజబాబు, ఏ. ఎన్. యం. లు, యం. ఎల్. హెచ్.పి.లు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధృడ సంకల్పంతో పరీక్షలకు హాజరు కావాలి: ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ సింగ్




డుంబ్రిగుడ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

క్రమశిక్షణ, ధృడ సంకల్పంతో పరీక్షలు రాయాలని ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ సుమన్ కుమార్ సింగ్ విద్యార్థులకు ఉత్తేజ పరిచారు. స్థానిక పాఠశాల నుంచి సీబీఎస్ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గుర్తింపు కార్డులతోపాటు వాటార్ బాటిల్, ఇతర సామాగ్రిలను ఆయన అందజేశారు. ఖచ్చితమైన ప్రణాళికతో పరీక్షకు హాజరైతే ఉత్తమ ఫలితాలు సాధ్యపడతాయని ఆయన విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపారు. ఆ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

అడ్డతీగల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండలంలోని విద్యార్థులు ఆరోగ్యకరంగా ఎదగాల నే లక్ష్యంతో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వాన్ని పురస్కరించుకుని విస్తృత స్థాయిలో అవగాహన, మందుల పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. ఎంపీడీవో ఏవీవీ కుమార్ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఉచితంగా 400 ఎంజీ ఆల్బెండజోల్ మాత్రలను అందజేస్తున్నారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, రక్తహీనత, ఎదుగుదల లోపం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్య అధికారులు తెలిపారు. ఈ సమస్యలను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు ప్రభావవంతంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అడ్డతీగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆశ్రమ పాఠశాలలో మొత్తం 424 మంది విద్యార్థులు ఉండగా, ఇప్పటికే 322 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించారు. మిగిలిన విద్యార్థులకు ఈ నెల 24వ తేదీ లోపు మాత్రలు వేయాలని ఎంపీడీవో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి విద్యాశాఖ, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురుకుల పాఠశాలలో 456 మంది పిల్లలకు గాను 426 మంది పిల్లలకు ఆల్బెండజోల్ వేయడం జరిగిందని ఇంకా 30 మందికి వేయాలని వారికి వేస్తామని గురుకుల పాఠశాల సిబ్బంది తెలియజేసినారు. ఎంఈఓ పి. శ్రీనివాస్, ఎల్లవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వై. దేవి ప్రియాంక, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనరసమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, ఎల్లవరం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ఆ అక్రమ నిర్మాణాన్ని ఎందుకు ఆపలేదు?

### భారత్ ఆదివాసి పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో బైఠాయించిన గిరిజనులు



కొయ్యూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలంలోని మర్రివాడ పంచాయతీ, దొడ్డవరం గ్రామంలో ఒక గిరిజనేతరుడు అక్రమ నిర్మాణాన్ని చేపడితే అధికారులు నిలువరించక పోగా, వత్తాసు పలుకుతు న్నట్టు ఉందని భారత్ ఆదివాసి పార్టీ అధ్యక్షుడు, ఆదివాసి జేఏసీ నేత మొట్టడం రాజబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు ఆదివాసీ నేతలు మొట్టడం రాజుబాబు, బూరుగు వెంకటరావు, నర్సి పాపారావు, సరుమూర్తి సూరిబాబు తదితరుల నేతృత్వంలో ఎంపీడీవో కార్యాలయంలో బైఠాయించి, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి మహేష్ లతో వాగ్వాదానికి దిగారు. గ్రామ కంఠంలోని భూమి గిరిజనేతరుడు ఆక్రమిస్తే గ్రామ సచివాలయం నుండి అనుమతి ఎలా ఇస్తారని సెక్రటరీ మహేష్ ను ప్రశ్నించారు. అయితే ఈ వ్యవహారం అంతా రెవెన్యూ శాఖ అధికారులు ఇచ్చిన ఎండార్స్మెంట్ ప్రకారమే సాగిందని, తమ ప్రమేయం లేదని సెక్రటరీ మహేష్ బదులిచ్చి, వెంటనే అక్రమ నిర్మాణాన్ని ఆపిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. అటుపై ఆందోళనకారులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి, దొడ్డవరం లోని అక్రమ నిర్మాణం గూర్చి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## భీమన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన పిఏసిఎస్ చైర్మన్ రాము



అరకు రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త

అరకులోయ మండలానికి చెందిన మాజీ వార్డు సభ్యులు నందుల భీమన్న మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సుంకర మెట్ట పంచాయతీకి చెందిన పిఏ సిఎస్ చైర్మన్ పెట్టెలి రాము మృతిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే మృతి చెందిన మాజీ వార్డు సభ్యులు నందుల భీమన్న పాడె ను తమ్ముడు వెంకట్రావు, తనయుడు బాలు దొర, గ్రామ కమిటీ అధ్యక్షులు సంజీవ్ కుమార్, రామారావు, అప్పన్న, జానీ బాబులతో కలిసి మోశారు. ఈ సందర్భంగా పెట్టెలి రాము మాట్లాడుతూ. నా తమ్ముడు కుటుంబ సభ్యుడు నేడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమైన విషయమని అతని మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అతని ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతున్నామని అన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం

### పంచాయతీలకు చెత్త పారవేసే ట్రైసైకిళ్లు, డస్ట్ బిన్లు పంపిణీ



కొయ్యూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గ్రామాలలో పరిసరా లు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆయురారోగ్యంగా ఉం టారని ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం మండలంలోని 33 పంచాయ తీలకు చెత్త పారవేసే ట్రై సైకిళ్లను, డస్ట్ బిన్‌లను పంచాయతీ అధికారులకు పంపిణీ చేశారు. గ్రామాలలో తడి పొడి చెత్తగా వేరుచేసి, ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ లకు తరలించాలని గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకారం అవసరమని నేతలు అధికారులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన




అరకు రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అరకు లోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో మంగళ వారం కళాశాల ప్రిన్సి పాల్ పట్టాసి చలపతిరావు నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చలపతిరావు మాట్లాడుతూ. వాహనాలపై ప్రయాణిస్తు న్నప్పుడు వాహనదారుడు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్లను ధరించాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలను నడపకూడదని, సీట్ బెల్ట్ ధరించాలని, మొబైల్ ఫోను మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, అతివేగంగా బండిని నడపరాదని అన్నారు. అలాగే సేఫ్ డ్రైవ్ షేఫ్ లైఫ్ అనే నినాదంతో ప్రసంగించి విద్యార్థులందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞనను చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్. సుభాన్, డాక్టర్. బలరాం, డాక్టర్. సిహెచ్ మురళీకృష్ణ, డి.కె.వి.ఎస్ ప్రణీత, కెమిస్ట్రీ అధ్యాపకులు శోభన్, పిడి జ్యోతి, రక్షిత రాణి, అరవింద, అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా ఆలయ 21వ వార్షికోత్సవం



కొయ్యూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలంలోని చీడి పాలెం పంచాయితీ, సింగవరంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 21వ వార్షికోత్సవంను మంగళ వారం ఆలయ కమిటీ, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు డి. శ్రీరామచంద్రమూర్తి శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు అశోక్ శర్మ, చాగంటి త్రినాథ్ శర్మ ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భారీ అన్నసంతర్పణ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలనుండి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా మంగళవారం మండల కేంద్రం సింగవరంలో పండగ వాతావరణం నెలకొంది.

## లాగరాయిలో ఆరుగురు పేకాటరాయుళ్ళు అరెస్ట్



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

లాగరాయి గ్రామంలో మంగళవారం పేకాట స్థావరంపై రాజవొమ్మంగి ఎస్.ఐ. శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులను నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 6,500 నగదు స్వాధీనం చేసుకొన్నామని ఎస్. ఐ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పేకముక్కలను సీజ్ చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యగుండం జాతర వెళ్ళి తిరిగి వస్తుండగా బైక్ ప్రమాదం

### ముగ్గురు గిరిజన యువకులు మృతి: ఇద్దరు విద్యార్థులు.. ఒక గిరిజన యువకుడు మృత్యువాత



పాడేరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగుండం జాతరకు సోమవారం వెళ్లి రాత్రి 12 గంటల సమయంలో మత్స్యగుండం నుంచి పాడేరు తిరిగివస్తుండగా గుత్తులపుట్టు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి గోడను ఢీ కొట్టింది.దీంతో ప్రమాద ప్రదేశంలో ఒక యువకుడు మృతి చెందగా మార్గమధ్యలో మరొక యువకుడు..ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొక యువకుడు మృతి చెందాడు. దీంతో ద్విచక్ర వాహనం ప్రమాదంలో ముగ్గురు గిరిజన యువకులు మృత్యువాత గురయ్యారు. పోలీసులు కథనం ప్రకారం మహాశివరాత్రి మత్స్యగుండం జాత సందర్భంగా పాడేరు మండలం గేదెలపాడు గ్రామానికి చెందిన గెమ్మెలి రమేష్(25), హుకుంపేట మండలం గొశీదిరాప గ్రామానికి చెందిన పాడేరు మోదమాంబ కాలేజీలో డిగ్రీ చదువుతున్న రేగశీ సూర్యప్రకాష్(28),హుకుంపేట మండలం తడుగిరి పంచాయితీ ముల్లుమెట్ట గ్రామానికి చెందిన పాడేరు మధర్ ఒకేషనల్ కాలేజీ లో చదువుతున్న సీదరి పౌలు(18) ద్విచక్రవాహనంలో మత్స్యగుండం జాతరకు ముగ్గురు కలిసి వెళ్ళారు.జాతర ముగించుకుని సోమవారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై పాడేరు వస్తుండగా గుత్తులపుట్టు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బైక్ అదుపు తప్పి బలంగా గోడను ఢీ కొట్టారు.దీంతో ప్రమాద స్థలంలో రాగం సూర్యప్రకాష్(28) అక్కడికక్కడే దుర్మరణం చెందగా తీవ్రంగా గాయాలు పాలైన సీదరి పౌలు(18) విద్యార్థి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందగా అలాగే ద్విచక్రవాహనం నడుపుతున్న గెమ్మెలి రమేష్ (25) పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ ద్విచక్ర వాహనం ప్రమాదంలో ఇద్దరు గిరిజన విద్యార్థులు,ఒక గిరిజన యువకుడు మృతి చెందారు.ఈ ప్రమాదంపై పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురు గిరిజన యువకుల మృతదేహాలకు పాడేరు జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ప్రమాదంలో ద్విచక్రవాహం ధ్వంసం అయింది.

## చింతపల్లి ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో గర్భంలోనే శిశువు మరణం

### మా కుటుంబానికి జరిగిన నష్టం వేరే కుటుంబాలకు జరగకూడదని గ్రామస్తుల ఆవేదన

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త

చింతపల్లి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గర్భంలోనే శిశువు మృతి చెందిందని బాధిత గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో నిరసన తెలిపారు.ఇందుకు సంబంధించిన వివరాలను బాధితులు స్థానిక విలేకరులకు వెల్లడించారు. జీ.కే వీధి మండలం కడుగుల గ్రామానికి చెందిన సాగిన కళ్యాణి అనే మహిళకు పురిటి నొప్పులు సమీపిస్తుండగా 5న చింతపల్లి గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ హాస్టల్ నందు చేరి వైద్యుల పర్యవేక్షణలోనే ఉండింది అయితే 15న ఆదివారం రాత్రి పురిటి నొప్పులు ఎక్కువయ్యా యని ఆస్పత్రికి తరలించగా ప్రసవం చేయడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేశారని తెలిపారు. రెండు రోజులు ఆస్పత్రిలో విషమించే వరకూ ఉంచేశారని తెలిపారు. బిడ్డను నలిపేయడంతో పాటు ఉమ్మనీరు పూర్తిగా పోయే చివరి నిమిషం వరకు చింతపల్లిలోనే ఉంచారని, అనంతరం పరిస్థితి విషమించడంతో నర్సీపట్నం తరలించారని తెలిపారు. అక్కడి వైద్య సిబ్బంది ఆలస్యం చేయడం వల్లే గర్భంలో శిశువు మృతి చెందినట్లు చెప్పారన్నారు. చింతపల్లిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే శిశువు మృతి చెందిందని అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యుల కన్నీరు మున్నీరుగా విలపిస్తూ మా శిశువు మృతికి కారకులైన చింతపల్లి సామాజిక ఆసుపత్రి వైద్య సిబ్బందిపై అధికారులు చర్యలు చేపట్టాలని,మాకు జరిగినట్టుగా మరేఇతర కుటుంబ సభ్యులకు జరగకుండా చర్యలు చేపట్టాలని భాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.



## బాక్సైట్ తవ్వకాల పై రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నివేదికపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

### బాక్సైట్ జోలికొస్తే తరిమి కొడతాం .. ఆదివాసీ గిరిజన సంఘం




అరకు రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఏజెన్సీ అరకు, చింతపల్లి అటవి ప్రాంతం ఆరు బ్లాక్ లో 615 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాలు త్రవ్వకాలు జరిపే అధికారం కల్పించాలని లేదా వేలం వేసే అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కోరుతు నివేదిక సమర్పించిందని, బాక్సైట్ తవ్వకాలపై రాష్ట్రకూటమి ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంగా ప్రకటించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు,జీవన విధానం, పర్యావరణానికి తీవ్ర హాని తలపెట్టే రాష్ట్ర ఖనిజాభి వృద్ధి సంస్థ నివేదికను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత 20 ఏళ్లుగా ఆదివాసీలు,గిరిజన సంఘం, రాజకీయ పార్టీలు పోరాడిన ఫలితంగా బాక్సైట్ తవ్వకాల జీఓలు గత ప్రభుత్వాలు రద్దు చేసి నప్పటికీ ఆన్ రాక్, రస్ ఆల్ ఖైమా వంటి బడా కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న అక్రమ ఒప్పందాలు రద్దు చేయలేదన్నారు. అన్ రాక్ కంపెనీ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయని ఊరట లభించకపోవడంతో లండన్ ఆర్బిటేషన్ కోర్టులో వాజ్యం దాఖలు చేసిందని, 2026 మార్చి 26 విచారణ జరగనున్న నేపథ్యంలో బాక్సైట్ తవ్వకాల అంశం మరో సారి తెరమీదకొచ్చిందని, మరో జన్మ ఉంటే ఆదివాసి ప్రాంతంలో పుడతానని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసి ప్రాంతాన్ని విధ్వంసం చేసే బాక్సైట్ అక్రమ ఒప్పందాలు ఖనిజభివృద్ధి సంస్థ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలన్నారు. ఆదివాసులకు జలసమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్టు అక్రమ ఒప్పందాలు జారీ చేసిన జీఓలు 2, 13, 51 రద్దు చేయాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కేంద్ర మైనింగ్ విధానంలో మార్పులు ఫలితంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అపారమైన సహజవనరులు బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు బాక్సైట్ తవ్వకాలు జరపాలని వేలం పాటలు వేసే అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వనికి ఖనిజభివృద్ధి సంస్థ నివేదిక ఇచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల హక్కులు,చట్టాలు ఉల్లంఘించి, పర్యావరణము కు తీవ్ర హాని కలిగించే ఆదివాసుల జీవనం ధ్వంసం చేస్తున్న బాక్సైట్ తవ్వకాల కుట్రను ఆదివాసీ ప్రజలు తిప్పి కొట్టాలని, ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన ఆర్గానిక్ కాఫీ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు,అనంతగిరి,చింతపల్లి ప్రాంతంలో బాక్సైట్ నిక్షేపాలు ఉన్న కొండల్లోనే ఆర్గానిక్ కాఫీ పంట ఉందని బాక్సైట్ తవ్వకాలు జరిగితే ఆదివాసి జీవన విధానంతో పాటు కాఫీ తోటలు పంట పొలాలు విధ్వంసం అవుతాయని తక్షణమే కనిజభివృద్ధి సంస్థ ఇచ్చిన నివేదికను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం బాక్సైట్ అన్రాక్ కంపెనీతో చేసుకున్న పాత ఒప్పందాలు రద్దు చేయాలని, ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందని చెప్పారు. లేనిపక్షంలో మరో బాక్సైట్ పోరాటం చైనాక్లే, హైడ్రో పోరాట తరహాలో పోరాటాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సివ్వేరి కొండలరావు జిల్లా నాయకులు సత్యనారాయణ, హైడ్రో పవర్ ప్రాజెక్టు కమిటీ కన్వీనర్లు, మాజీ ఎంపీటీసీ దశరద్, సురేష్, కృష్ణంరాజు, నోబో, పెసా కమిటీ సభ్యులు సోనియా, సురేష్ కుమార్, బాలరాజు శ్రీరామ్, మనోజ్, మధు, సింహాద్రి,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల వేగవంతం దిశగా అధికారుల సమీక్ష



గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 17(ప్రభాతవార్త)

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు గృహ నిర్మాణ శాఖ అధికారులు మరియు సిబ్బందితో మండలంలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను గురించి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల నిర్మాణం వేగవంతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను మరియు బిల్లుల చెల్లింపులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల,డిప్యూటీ ఎంపీడీవో జగదీష్,గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు సెగ్గే సూరిబాబు,పి.చిట్టి పడాల్, సిబ్బంది అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం



గూడెం కొత్త వీధి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):

గూడెం కొత్త వీధి మండలం పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య అధికారిణి డాక్టర్ కె. పృధ్వీషా మరియు ఆరోగ్య సిబ్బంది పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకర అలవాట్ల ప్రాముఖ్యతను వివరించి, చేతులు సక్రమంగా ఎలా కడుక్కోవాలో (హ్యాండ్‌వాష్ విధానం) ప్రాయోగికంగా చూపించారు. అనంతరం ప్రతి విద్యార్థికి 'అల్బెండాజోల్' మాత్రలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, మండల విద్యాధికారి గోవింద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలుడు ఆచూకి కోసం పోలీసులు గాలింపు చర్యలు !

మోతుగూడెం, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



పోలవరం జిల్లా చింతూరు మండలం చదలవాడ గ్రామానికి చెందిన సోడే రామయ్య కుమారురు సోడే కార్తిక్ (8) అనే బాలుడు పిబ్రవరి 14 శనివారం వాళ్ళ ఇంటి వద్దనుండి కనపడ కుండా వెళ్ళిపోయినట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. బంధువులు ఇళ్ళల్లో చుట్టు ప్రక్కల గ్రామాలలో మరియు పరిసర ప్రాంతాలలో వెతికినా బాలుడు ఆచూకీ కనిపించటం లేదని మంగళ వారం మోతుగూడెం పోలీస్ స్టేషన్ లో తల్లితండ్రులు పిర్యాదు చేసినట్లు మోతుగూడెం ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకి సంప్రదించగలరని 9440900757, 9032282323, 9177604983 ఎస్సై తెలిపారు.

## కేజీబీవీ విద్యార్థినులకు డి వార్మింగ్ మాత్రలు పంపిణీ

కొయ్యూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలంలోని రాజేంద్రపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు మంగళవారం ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు, రాజేంద్రపాలెం పిహెచ్సి వైద్యాధికారి జగదీష్ నాయక్, ఇతర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డి వార్మింగ్ మాత్రలను వేశారు. పిల్లలు అందరూ డి వార్మింగ్ మాత్రలను వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, రాజేంద్రపాలెం పిఎస్సి వైద్యాధికారి జగదీష్ నాయక్, ఇతర వైద్య సిబ్బంది కోరారు.

## కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి..

### అక్కా చెల్లెళ్లతో నైవేద్యం ఆరగిస్తుండగా చూసిన భక్తుడు!



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ఇటీవల ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్నప్పుడు, పాడేరులోని మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించే అద్భుతమైన అవకాశం నాకు లభించింది. ప్రశాంతమైన కొండల మధ్య ఉన్న ఈ ఆలయం కేవలం ప్రార్థనా స్థలం మాత్రమే కాదు, ప్రకృతి మరియు ఆధ్యాత్మిక హృదయంలోకి ఒక ప్రయాణం. రహదారికి దూరంగా ఉన్న గమ్యస్థానాలను అన్వేషించడానికి ఇష్టపడే వ్యక్తిగా, ఈ ఆలయాన్ని సందర్శించడం నిజంగా సుసంపన్నమైన అనుభవం. ఈ ఆలయాన్ని మాడుగుల మోదకొండమ్మ ఆలయం అని కూడా పిలుస్తారు. ఆలయానికి చేరుకున్నప్పుడు , మోదకొండమ్మ దేవత యొక్క బలమైన కానీ ప్రశాంతమైన ఉనికి నన్ను వెంటనే తాకింది. ప్రజలు ఆమెను పార్వతి దేవి శక్తివంతమైన కానీ దయగల రూపం అని నమ్ము తారు. ఆమె తన భక్తుల ప్రార్థనలను విని వారి కోరికలను తీర్చే రక్షకురాలు అని స్థానికులు చెబుతారు. నేను ఆమె ముందు నిలబడినప్పుడు, నాకు లోతైన సంబంధం, ప్రశాంతమైన శాంతి అనుభూతి చెందాను. ఆలయం కేవలం ఒక భవనం కాదు; ఇది మీ చుట్టూ ఉన్న దైవిక శక్తిని మీరు నిజంగా అనుభవించగల ప్రదేశం.

### చరిత్రలో ఒక చిన్న నడక

నేను ఆలయాన్ని అన్వేషించినప్పుడు, ఆ ప్రదేశం చుట్టూ ఉన్న సంక్లిష్టమైన రాతి శిల్పాలు మరియు భక్తి ప్రకాశంలో గొప్ప సాంస్కృతిక వారసత్వం స్పష్టంగా కనిపించింది. ఆలయ చరిత్రలో అత్యంత ఆసక్తికరమైన భాగం మరచిపోయిన బంగారు కుండ లేదా " బంగారు చెంబు " కథ , మోదకొండమ్మ అమ్మవారి ఆలయం పాడేరు, ఇది ఆలయ మూలాలకు ఒక ఆధ్యాత్మిక ఆకర్షణను జోడిస్తుంది. కథ ప్రకారం, ఒక గొప్ప పండుగ సందర్భంగా , రాజకుటుంబం ఆచారాలలో ఉపయోగించిన బంగారు కుండను తిరిగి తీసుకురావడం మర్చిపోయింది. దానిని తిరిగి పొందడానికి మంత్రి మంగలిని పంపినప్పుడు, దేవత స్వయంగా సరదాగా ఆ కుండను తన పాదంతో తన్నాడు , దానిని మాడుగులకు తిరిగి పంపింది . ఈ అద్భుత సంఘటన ఆలయ ప్రాముఖ్యతను పటిష్టం చేసి ప్రస్తుత మందిరం స్థాపనకు దారితీసిందని చెబుతారు.

నేడు, మోదకొండమ్మ అమ్మవారి ఆలయం శాశ్వత విశ్వాసానికి ప్రతీక , ఈ ప్రాంతం అంతటా భక్తులను ఆకర్షిస్తుంది. దేవత విగ్రహాలను గొప్ప ఊరేగింపులో తీసుకువెళ్ళే వార్షిక జూన్ పండుగ, సమాజాన్ని ఒకచోట చేర్చి, ఆలయ పురాతన సంప్రదాయాలను కాపాడుతుంది . ఈ ప్రదేశాన్ని సందర్శించే ఎవరికైనా, మోదకొండమ్మ చరిత్ర కేవలం ఒక ఆలయ కథ మాత్రమే కాదు, భక్తి, అద్భుతాలు మరియు దేవత మరియు ఆమె అనుచరుల మధ్య విడదీయరాని బంధం యొక్క కథనం.

మోదకొండమ్మ ఆలయాన్ని సందర్శించడం పాడేరు సాంస్కృతిక నిర్మాణంతో లోతుగా అనుసంధానించబడిన ఒక ప్రత్యేకమైన అనుభవం . ఈ ఆలయం కేవలం మతపరమైన కార్యకలాపాలకు మాత్రమే కాదు; ఇది స్థానిక సమాజ గుర్తింపుకు ఒక మూలస్తంభం. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వస్తారు, ముఖ్యంగా ఆలయ వార్షిక ఉత్సవాల సమయంలో. ఈ వేడుకల సమయంలో శక్తి స్పష్టంగా కనిపిస్తుంది, అన్ని వర్గాల ప్రజలను ఒకచోట చేర్చే ఆచారాలు మరియు ప్రార్థనలతో.

మోదకొండమ్మ దేవికి అంకితం చేయబడిన వార్షిక ఉత్సవం సందర్భంగా ఆ ఆలయాన్ని సందర్శించే అదృష్టం నాకు కలిగింది. ఆ ప్రాంతమంతా భక్తి మరియు ఆనందంతో నిండిపోయింది. ఈ పండుగ సంవత్సరంలోనే అత్యంత ముఖ్యమైన సంఘటన, ఈ ప్రాంతం నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. ప్రార్థనలు మరియు సాంప్రదాయ సంగీతంతో గాలి నిండిపోయింది మరియు ఆలయ ప్రాంగణం పువ్వులు మరియు దీపాలతో అందంగా అలంకరించబడింది. ఈ వేడుకలో భాగం కావడం నిజంగా ఒక ప్రత్యేకమైన అనుభవం.



మోదకొండమ్మ ఆలయం యొక్క అత్యంత ఆకర్షణీయమైన అంశాలలో ఒకటి దాని స్థానం. పచ్చని కొండలు మరియు దట్టమైన అడవులతో చుట్టుముట్టబడిన ఈ ఆలయం రోజువారీ జీవితంలోని సందడి నుండి ప్రశాంతమైన విశ్రాంతిని అందిస్తుంది. ఆలయం చుట్టూ ఉన్న సహజ సౌందర్యం ఉత్కంఠభరితంగా ఉంటుంది, మీరు వేరే ప్రపంచంలో ఉన్నట్లు మీకు అనిపించే విశాల దృశ్యాలతో. వాతావరణం యొక్క ప్రశాంతత నా ఆధ్యాత్మిక అనుభవాన్ని మెరుగుపరిచింది, ఇది ప్రతిబింబం మరియు ప్రార్థనకు సరైన ప్రదేశంగా మారింది.



మోదకొండమ్మ ఆలయానికి చేరుకోవడం చాలా సులభం, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాల నుండి మంచి రోడ్డు సౌకర్యం ఉంది . పాడేరుకు రోడ్డు మార్గం ద్వారా బాగా అనుసంధానించబడిన సమీప ప్రధాన నగరమైన విశాఖపట్నం నుండి నేను ప్రయాణించాను. ప్రయాణం కూడా ఒక విందుగా ఉంది, డ్రైవ్ అంతటా నన్ను ఆకర్షించే అందమైన ప్రకృతి దృశ్యాలు ఉన్నాయి. పాడేరులో ఒకసారి , ఆలయం కొద్ది దూరంలో ఉంది, స్థానిక రవాణా ద్వారా సులభంగా చేరుకోవచ్చు. మీరు లోతైన ఆధ్యాత్మికతను అనుభవించడానికి ఒక ప్రదేశం కోసం చూస్తున్నారా లేదా ఆంధ్రప్రదేశ్ యొక్క సహజ సౌందర్యాన్ని ఆస్వాదించాలనుకుంటే, మోదకొండమ్మ ఆలయం ఒక ఆదర్శవంతమైన గమ్యస్థానం . ఈ పవిత్ర స్థలం కేవలం ఒక ఆలయం కంటే ఎక్కువ ; ఇది ప్రశాంతమైన ప్రకృతి దృశ్యాల మధ్య దైవిక కృప గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కలిసే ప్రదేశం. మీరు ఆధ్యాత్మిక సంబంధాన్ని కోరుకునే భక్తుడైనా లేదా శాంతి మరియు ప్రశాంతతను కోరుకునే వారైనా, మోదకొండమ్మ ఆలయ సందర్శన మీకు మరపురాని అనుభవాన్ని మిగులుస్తుంది. ఆలయం యొక్క ప్రశాంతత మరియు ఆధ్యాత్మిక వాతావరణం ఓదార్పుని పొందాలని మరియు జీవితంలోని లోతైన అర్థాలను ప్రతిబింబించాలని కోరుకునే ఎవరికైనా ఇది ఒక సరైన



తిరోగమనంగా మారుతుంది. సారాంశంలో, మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించడం అంటే కేవలం ఒక మతపరమైన ప్రదేశాన్ని అన్వేషించడం మాత్రమే కాదు, విశ్వాసం, సంస్కృతి మరియు ప్రకృతి కలిసి నిజంగా ఆశీర్వదించబడిన అనుభవాన్ని అందించే ఆత్మ ప్రయాణాన్ని స్వీకరించడం గురించి. మోదకొండమ్మ అమ్మవారి ఆలయ సందర్శన కేవలం ఒక యాత్ర కంటే ఎక్కువ; ఇది ఆంధ్రప్రదేశ్ యొక్క ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక వారసత్వం యొక్క ఆత్మలోకి ఒక ప్రయాణం . ఆలయం యొక్క ప్రశాంతమైన వాతావరణం, దాని గొప్ప చరిత్ర మరియు మోదకొండమ్మ దేవత యొక్క దైవిక ఉనికి నాపై శాశ్వత ముద్ర వేసింది. అర్థవంతమైన మరియు ప్రశాంతమైన తిరోగమనం కోరుకునే ఎవరికైనా ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించాలని నేను బాగా సిఫార్సు చేస్తున్నాను.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

కంచిలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ (నులిపురుగుల నివారణ) మాత్రలు వేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.జగదీశ్ కుమార్ నులిపురుగుల వ్యాప్తి నివారణ చర్యలు విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎఎన్ఎం మంగ, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్‌పిఓ నరసింహ కుమార్ దాస్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.జగదీశ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్.పి.ఓ నరసింహ కుమార్ దాస్, అధ్యాపకులు కెసిహెచ్ పట్నాయక్, రాంబాబు, చలపతిరావు, సోమేశ్వరరావు,బబితా కుమారి సాలీనా వెంకట్రావు, వేణుగోపాల్, కోదండరామ్, మురళి కృష్ణ అధ్యాపకేతర సిబ్బంది భుబన పంకజ్ కుమార్ పాల్గొన్నారు.

## విఆర్ఓలపై పని ఒత్తిడి తగ్గించాలి



కంచిలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ సంఘం పిలుపు మేరకు విఆర్ఓలపై పని ఒత్తిడి తగ్గించాలని, జాబ్ చార్ట్ ప్రకారం వీఆర్వోలకు పని అప్పజెప్పాలని, ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే విధులు చెప్పాలని కోరుతూ భోజన విరామ సమయంలో కంచిలి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర కంచిలి మండలంలో గల గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు.

## నులిపురుగులు నివారణకు మాత్రలు పంపిణీ చేసిన కమిషనర్ రామచంద్రరావు



రాజాం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు నులిపురుగులు నివారణకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిల్లలలో ఉన్న చలాకి తనం లేకపోవటం, కడుపునొప్పి రావటం, ఎదుగుదల ఆగిపోవటం, రక్తపు బలహీనత (అనీమియా) ఏర్పడటం వంటి లక్షణాలు ఉంటాయని, అలాంటి పిల్లలు సదరు నులిపురుగులను నివారించటానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చెంపేట హాస్పిటల్ డాక్టర్ యన్.సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి.అత్యుతరావు, ఉపాధ్యాయులు జి.వి.రమణమూర్తి, వై.దామోదరరావు, బి.హరిబాబు పాల్గొన్నారు.

## ఇద్దరు సీఆర్‌టీలకు విధుల నుంచి తొలగింపు



సీతంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కారిగుడా మినీ గురుకుల పాఠశాలలో నకిలీ బిఈడి సర్టిఫికెట్‌తో సిఆర్‌టీ (ఒప్పంద ఉపాధ్యాయ) ఉద్యోగం సంపాదించిన నిమ్మల శ్రీలక్ష్మి, నిమ్మల దులేంద్రిని విధుల నుండి తొలగించినట్లు పిఓ పవర్ స్వప్నిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బుందేల్‌ఖండ్ విశ్వవిద్యాలయం నుంచి బీఈడీ సర్టిఫికెట్ పొంది కారిగూడ పాఠశాలలో హిందీ. తెలుగు సబ్జెక్టుల్లో ఒప్పంద ప్రాతిపదికన సిఆర్‌టిగా విధులు నిర్వహిస్తున్నారు. వీరిపై ఆరోపణలు రావడంతో విశ్వవిద్యాలయంలో వీరి సర్టిఫికెట్లపై విచారణ జరపగా వీరి సర్టిఫికెట్లు నకిలీవని తేలడంతో వీరికి విధుల నుంచి తొలగించడం జరిగిందన్నారు.

## రక్తహీనత నివారణకు నులిపురుగుల మందు : ఎంపీడీవో త్రినాథ్



కవిటి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)

రక్తహీనత నివారణకు నులి పురుగులు మందు తోడ్పాటు నిస్తుందని ఎంపీడీవో ఎల్.త్రినాథ్ అన్నారు. మంగళవారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కవిటి మాణిక్యపురం, బొరివంక సిహెచ్ పరిధిలోగల పాఠశాలల పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు.ఎంపీడీవో త్రినాథ్ తో పాటు డాక్టర్లు పిల్లలలో రక్తహీనత తగ్గాలన్న లోపకాల గ్రహీతను మెరుగుపరచాలన్న, శారీరక మానసిక అభివృద్ధి పెరగాలన్న ఈ మందు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లతో పాటు డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్, ఏవో శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులంతా తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి : డాక్టర్ విశ్వానాథ్ గంగాధర్

### 40 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని దండుగోపాలపురం పీహెచ్‌సీ వైద్యధికారి డాక్టర్ విశ్వానాద్ గంగాధర్ అన్నారు. జాతీయ అంధత్వ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంథత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో డిజి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40మంది విద్యార్థులకు ఉచిత కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్నవారు అవసమైతే నిత్యం కంటి అద్దాలు ధరించి చూపును కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ కంటి వైద్య సేవలను ప్రతి విద్యార్థి సద్వినియోగపరుచుకోవాలని, మున్ముందు చదువులో రాణించాలంటే ఆరోగ్యవంతమైన కంటిచూపు చాలా అవసరమని అన్నారు. తదనంతరం ఈ సందర్భంగా విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆప్తాలమిక్ అధికారి ఎంఆర్‌కె దాస్ విద్యార్థులకు కళ్లద్దాలు ఉపయోగించే విధానం కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.భాస్కరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు,ఆరోగ్య విస్తరణాధికారి కే.కృష్ణారావు, ఆరోగ్య కార్యకర్త పాపయమ్మ, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ



ఆముదలవలస, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)

కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రావికంఠపేట గ్రామానికి చెందిన పాగోటి భాను, శ్రావణి దంపతులు కుమారుడు రీత్విక్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో ఉన్న అనాథలకు, వృద్ధులకు వికలాంగులకు అన్నప్రసాద వితరణ మంగళవారం చేపట్టారు. వారికి కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) ధన్యవాదము లు తెలియచేసారు. ఈ సందర్భంగా చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగిబేరి ఆనంద్, బొడ్డేపల్లి చంద్రశేఖర్, సంతోష్, తతిదరులు పాల్గున్నారు.

## అందరికి ఆమోగ్యమైన బడ్జెట్ : రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు అమోగ్యమైనదని రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రూ.3,32,205 కోట్లుతో భారీ బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతృప్తికరమన్నారు. గత ప్రభుత్వంలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని సమర్థవంతుడైన ముఖ్యమంత్రి ఒక గాడిలో తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత కల్పించటం జరిగిందన్నారు. వంశధార, అసోర్సు రిజర్వయర్లుతో పాటు ఎత్తిపోతల పథకాల నిధుల కేటాయింతో ఆ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతన్నారు. రైతులకు, చేనేత రంగానికి ఈ బడ్జెట్‌లో కేటయించారన్నారు. మహిళల సాధికార దిశగా కేటయింపులు జరిగాయన్నారు. డిజిటల్ విప్లవంలో చంద్రబాబునాయుడుదే కీలకపాత్ర అని బిల్‌గేట్స్ కితాబు ఇవ్వడం ఆనందదాయకం అన్నారు. అలాగే మూలపేటలో కార్గో ఎయిర్‌పోర్టుకు భూమి సేకరణ త్వరిత గతిన జరుగుతుందని, అలాగే జిల్లాలోని కోస్టల్ కారిడర్‌లో మత్స్యకారుల జీవితాలు మెరుగుపడతాయన్నారు. ముఖ్యంగా అక్వా రంగాల ఎగుమతులు సుంకాలు తగ్గాయన్నారు. దాని వల్ల రైంతాగానికి తగిన ఆర్థిక పరిపుష్టి కలుగుతుందన్నారు. వ్యవసాయ రంగానికి ఏఐ ఎంటిగ్రేట్ చేయటంపై స్వయంగా బిల్‌గేట్స్ ముఖ్యమంత్రికి అభినందించారు. ఏఐలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముందడడం శుభపరిణామన్నారు. టెక్కలిలో 50 పడకల అయుష్ అసుపత్రి నిర్మాణానికి రూ.15కోట్లుతో నిర్మించేందుకు ఉత్తర్వులు జారీ చేయటం హర్షనీయమన్నారు. దీనికి ప్రధాన కారణమైన కేంద్రపౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి ఎంతైన ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం నేతలు నంబాళ శ్రీనివాస్, సాసుమంతు ఆనందరావు, కోరాడ గోవిందరావు, కె.గోవిందరావు, పట్ట సింహాచలం, దేవాది సింహాద్రమ్మ, క్రిష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానభారతిలో ప్రారంభమైన సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలు

ఇచ్చాపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

జ్ఞానభారతి పాఠశాలలో సి బి ఎస్ ఈ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బోర్డు నియమించిన సెంటర్ సూపరెంటెండెంట్ ఉమా శంకర్ షావుకారు, అబ్జర్వర్ సిస్టర్ మారియా జోష్పిన విధులు నిర్వహించారు. మొదటి రోజు మ్యాథ్స్ పరీక్షకు 66 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్రటరీ సీఈఓ జోహర్ ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా... ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫేర్వెల్

వీరఘట్టం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన ఫేర్వెల్‌లో విద్యార్థులు పాల్గొని ఎంతో ఉత్సాహంగా... ఉల్లాసంగా.. నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరూ ఏర్పాటు చేసుకున్న ఈ ఫేర్వెల్ కార్యక్రమంలో విద్యార్థులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి సరదాగా వివిధ పాటలకు డ్యాన్సులతో ఉర్రూతలాడించారు. గురువులతోపాటు విద్యార్థులు కూడా కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి జి ఎస్ వి త్రినాథ్, అధ్యాపకులు ఎం.కమల కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదవడం రాయడం వచ్చేలా తీర్చిదిద్దాలి

సీతంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు చిన్న చిన్న రెండు అక్షరాల పదాలు వాక్యాలు చదవడం రాయడం వచ్చేలా తీర్చిదిద్దాలని ఐటీడీఏ శాఖ అధికారి పాలక నారాయుడు స్పష్టం చేశారు. మంగళవారం దిగువ కారిమానుగూడ జిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. భాష వలంటీర్ సవర వెంకటరావు హాజరులో ఉన్నారు. రెగ్యులర్ టీచర్ సెలవులో ఉన్నారని తెలిపారు. 1వ తరగతి పిల్లలు అక్షరమాల చార్ట్‌లో అక్షరాలు గుర్తిస్తున్నారని, ఎక్కువగా ఒకటో తరగతి విద్యార్థులకు ఓరల్ డ్రిల్లింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయునికి సూచించారు. పై తరగతిలో విద్య బాగుపడాలంటే ప్రాథమిక విద్య ఒక గాడిలో పడాలి. దానికి అనుగుణంగా మీరు పని చేయాలని స్పష్టం చేశారు. 2వ తరగతి విద్యార్థులు తెలుగు చదవలేక పోతున్నారుని చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా చిన్న చిన్న కలపడాలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారం నేర్పించేలా విద్యార్థులకు తీర్చిదిద్దాలని స్పష్టం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మరుగుదొడ్లకు తలుపు లేదని.ఉన్న తలుపుని బాగు చేయించాలని సూచించడమైనది అన్నారు.

## జేఈఈ మెయిన్స్ టాపర్స్‌కి ఎంపీపీ సురేష్ ముఖర్జీ అభినందనలు

వంగర, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



జేఈఈ మెయిన్స్ 2026లో వంగర మండలం కొట్టిశ గ్రామానికి చెందిన పాలవలస భార్గవ్ నాయుడు 99.998%, వంజరాపు సాయికీర్తన 99.771%, ఉత్తరావెల్లి సాయి అభజిత్ నాయుడు 99.22%, పాలవలస హరిరామప్రసాద్ 98.917% తో ఉత్తీర్ణులైన సందర్భంగా గ్రామానికి, మండలానికి మంచిపేరు తీసుకుని రావాలని, జేఈఈ అడ్వాన్స్‌లో కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఎంపీపీ సురేష్ ముఖర్జీ కోరుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అంతరాష్ట్ర టీ20 క్రికెట్ టోర్నీ విజేత మఖరాంపురం

ఇచ్చాపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



సురంగి రాజామైదానంలో గత నెల రోజులుగా జరుగుతున్న అంతరాష్ట్ర టీ20 క్రికెట్ టోర్నీ విజేతగా మఖరాంపురం జట్టు నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బరంపురం జట్టుపై మఖరాంపురం జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మఖరాంపురం జట్టు నిర్ణీత 20ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. అనంతరం 180 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బరంపురం లీడ్స్ స్పోర్టింగ్ జట్టు నిర్ణీత 20ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 134 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది. 45పరుగులు తేడాతో మఖరాంపురం జట్టు విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. విన్నర్ మఖరాంపురం జట్టుకు రూ.50వేలు నగదుతో పాటు ట్రోఫీని, రన్నర్ బరంపురం జట్టుకు రూ.35వేలుతో పాటు ట్రోఫీని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, టోర్నీ నిర్వాహకులు, స్పాన్సర్ వెచ్చా కేశవరావు చేతులు మీదుగా విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన సాత్విక్‌కు మ్యాన్‌ఆఫ్ ట్రోఫీతో పాటు మ్యాన్‌ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని అందజేశారు. బెస్ట్ బౌలర్‌గా చిన్నరాజు, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ట్రోఫీని అన్స్‌మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్, బి.కృష్ణయ్య, షేక్ మున్నా డిప్యూటీ తహశీల్దార్ శ్రీవారి, డి.టి సంతోష్, తమరాల వెంకట రమణ, ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు సమ్మెబాటలో పీఏసీఎస్ ఉద్యోగులు

### రైతులకు నిలిచిన సేవలు -సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

### -ఏపీ పిఏసీఎస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుచ్చిరంగనాథ్



రణస్థలం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఏపీ పీఏసీఎస్ ఉద్యోగుల సమ్మె మంగళవారం నాటికి 2వ రోజుకు చేరుకుంది. పీఏసీఎస్ నిలిచి పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇప్పుడున్న ప్రభుత్వమే 2019లో ఇచ్చిన 36 జీవో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, అప్కాబ్ వారిని, సహకార కమిషనర్‌ను పీఏసీఎస్ ఉద్యోగుల దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించాలని గత 18 నెలలుగా ఎన్నోసార్లు కోరినప్పటికి సమస్యలు పరిష్కారం కాలేదని ఏపీ పీఏసీఎస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరి బుచ్చి రంగనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీఏసీఎస్ వద్ద ఆయన ఉద్యోగులతో కలిసి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అన్ని ట్రేడ్ యూనియన్లు ఏకమై రాష్ట్ర జెఏసిగా ఏర్పడి తీసుకున్న నిర్ణయం మేరకు గత 2 నెలలుగా డిసిఓ కార్యాలయంల వద్ద, డిసిసిబి వద్ద ధర్నాలు చేస్తూ నల్లబ్యాడ్జిలతో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2060 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంల ఉద్యోగులు 9000 మందితో విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం చేసి ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చినప్పటికి ఏమాత్రం స్పందించక పోవడంతో రాష్ట్ర జెఏసి నిర్ణయం మేరకు రాష్ట్రంలో రాష్ట్ర మంత్రులకు, శాసన సభ్యులకు ప్రభుత్వ ఖజానాపై ఒక్క రూపాయి కూడా భారం పడని మా సమస్యలు శాసన సభలో ప్రస్తావించి న్యాయం చేయమని డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ ప్రభుత్వంలో స్పందన లేకపోవడంతో గుంటూరు సహకార కమిషనర్ కార్యాలయం వద్ద రాష్ట్రంలో 23 జిల్లాలు పీఏసీఎస్ ఉద్యోగులంతా 13 రోజులు పాటు వంటావార్పు కార్యక్రమం చేసామని, అప్పటికి ప్రభుత్వం, కమిషనర్ స్పందించక పోవడంతో జెఏసీ నిర్ణయం మేరకు సమ్మె చేపట్టామన్నారు. పీఏసీఎస్ ఉద్యోగుల 15డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘ నాయకులు ఎర్నెని పాపినాయుడు, మెండ సత్యన్నారాయణ, బల్లెడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ ఇరువురు విద్యార్థులు ప్రతిభ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):



మండలం శ్రీజగన్నాథపురం పంచాయతీ పొడుగుపాడు గ్రామానికి చెందిన ఎండ నవదీప్ 99.46, అలాగే మెట్ట వెంకటసాయి సరాగ్ 99.59 జేఈఈ మెయిన్‌లో ఉత్తీర్ణత సాధించారు. వీరు ఇరువురు ఒకే గ్రామానికి కావడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. మెంట వెంటసాయి సగార్ విజయవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదవగా, నవదీప్ విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్నాడు.

## నాణ్యతతో పనులు చేపట్టాలి : ఎంపీడీవో వెంకటరమణ

వీరఘట్టం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



నాణ్యతతో పనులను చేపట్టాలని ఇందులో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని ఎంపీడీవో బి.వెంకట రమణ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద గదబవలస గ్రామపంచాయతీ పరిధిలోని దువ్వన్నపాడు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి సరఫరా కోసం జరుగుతున్న పనులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. నాణ్యతతో పాటు పనులను వేగవంతం చేయాలని పటిష్టమైన నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన ప్రజలకు తాగునీటిని అందించాలని ఆయన అన్నారు. ఎంపీడీవోతో పాటు కార్యదర్శి ఎం.వసంతకుమార్ కూడా ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై టీడీపీ కార్యకర్తల దురుసు ప్రవర్తన

రాజాం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

రాజాం నియోజకవర్గంలోని రేగిడి మండలం చిన్నశిర్లాం పంచాయతీ కార్యదర్శిపై టీడీపీ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించిన ఘటన చర్చనీయాంశమైంది. అధికార పార్టీ అండతో ప్రభుత్వ ఉద్యోగులపై ఒత్తిడి తేవడం సరైనది కాదని ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. సోమవారం చిన్నశిర్లాంలో సచివాలయ గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి వి.బిందుశేఖర్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధించి ముందస్తుగా వాట్సాప్ ద్వారా గ్రామంలోని టీడీపీ కార్యకర్తలకు సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే తమను వ్యక్తిగతంగా ఆహ్వానించలేదని ఆరోపిస్తూ టీడీపీ కార్యకర్త ఫోన్‌లో కార్యదర్శితో తీవ్ర వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా అసభ్య పదజాలంతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరో కార్యకర్త కూడా కార్యదర్శిని బెదిరించినట్లు తెలిసింది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## సౌత్ ఈస్ట్ కోస్ట్ జోన్‌లో ఇచ్ఛాపురం వరకు కలపాలి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

ఈస్ట్ కోస్ట్ రైల్వే భువనేశ్వర్ జోన్ ఖుర్ధా డివిజన్‌లో ఉన్న ఇచ్చాపురం నుండి పలాస మధ్య గల ఆరు రైల్వేస్టేషన్‌లను కొత్తగా ఏర్పాటు అయిన సౌత్ ఈస్ట్ కోస్ట్‌లో కలపాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరారు. కొత్తగా ఏర్పాటు అవుతున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ విశాఖపట్నంలో ఇచ్చాపురం, జాడుపూడి, సోంపేట, బారువ, మందస, సుమాదేవి స్టేషన్‌లు ఖుర్ధా డివిజన్ నుండి మార్చమని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించి ఇదే ప్రయత్నంలో వున్నామని రైల్వే శాఖ సానుకూలంగా వుందని త్వరలో సమస్య కూడా అనుకూలమైన ఫలితం వస్తుందని తెలియజేసినట్లు జెడ్ఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌలో తెలియజేశారు. ఏ ఎం సి చైర్మన్ బుడ్డా మణిచంద్ర ప్రకాష్, సంతోష్ పట్నాయక్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మహాత్మా గాంధీ జ్యోతిబా బిసి బాయ్స్ పాఠశాలలో మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఏఎన్ఎం బీసీహెచ్ లక్ష్మీ పంపిణీ చేశారు. సంతబొమ్మాళి వైద్యాధికారిణి డాక్టర్ నందిని ఆదేశాల ప్రకారం పాఠశాలలో ఉన్న విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. నులిపురుగు మందులు వలన విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు. విద్యార్థులు ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె వివరించారు. ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ ఎం.నాగరాజు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పిల్లలు నలుపురుగుల వ్యాధి బారిన పడకుండా చూడాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):

పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను నలిపురుగుల వ్యాధి బారిన పడకుండా చూసుకోవాల్సిన బాద్యత తల్లిదండ్రులపైన, వైద్య సిబ్బంది పైన ఉందని ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఆయన జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డివార్మింగ్ మాత్రలను ఆయన వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నుంచి 5 సంవత్సరాల గల పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు తీసుకువెళ్లాలని, ఐదు సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలకు పాఠశాలలకు, కళాశాలలో నులిపురుగుల మాత్రలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితీస్, ఎంఈవో 2 డి.గోవిందరావు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ సమ్మిట్‌లో పడాల భూదేవి

సీతంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



విజయవాడలో దక్షిణాది రాష్ట్రాల ఖరీఫ్ ధర విధానం అమలుపై వ్యవసాయ శాఖ నిర్వహించిన 2026-27 సమ్మిట్‌లో క్యాప్ ప్రాంతీయ సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మనజీర్ జీలాని సమూన్, క్యాప్ చైర్మన్ విజయ పాల్ శర్మ ప్రేమ్ చంద్, సెక్రటరీ, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈసమ్మిట్ లో ఆంధ్రప్రదేశ్ తరపున సేంద్రీయ వ్యవసాయం నారి శక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దత్తు ధర, మార్కెటింగ్, వాల్యూ ఎడిషన్ గురించి వివరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండిరామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్వోల సమస్యలు పరిష్కరించాలి



పాతపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

విఆర్వోల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పాతపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్వోలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు భోజన విరామ సమయంలో వారు శాంతియుతంగా నిరసన తెలిపారు. విఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించి, మరలా తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్లడం వలన పని ఒత్తిడితో చాలామంది విఆర్వోలు గుండెపోటు, రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, మరి కొంత మంది అనారోగ్యం పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వివిధ సర్వేలతో పని ఒత్తిడికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం పని ఒత్తిడి తగ్గించి విఆర్వోల న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమాలు 16వ తేది నుండి 19వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతాయని పేర్కొన్నారు. మండల విఆర్వోల సంఘం అధ్యక్షులు బి.మురళీ కృష్ణనాయుడు, కార్యదర్శి ఎం.అలేఖ్య, ఎన్.భాను ప్రసాద్, పి.బాలరాజు, పి.వెంకటేష్, శ్రావణి, అన్నాజీరావు, శామ్యూల్ మండలంలోని విఆర్వోలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## పాతపట్నం రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంలో మార్పులకు 8.60 కోట్లతో కొత్త వయాడక్ట్ మంజూరు

పాతపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



జాతీయ రహదారి 326(ఎ) నిర్మాణపు పనుల్లో భాగంగా పాతపట్నం రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి నిర్మాణపు పనులు గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయి. అయితే ఈ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయం వద్ద రిటర్నింగ్ వాల్ (రక్షణ గోడలు) వచ్చి ఆలయం వైపు పూర్తిగా భక్తులు రావడానికి మరియు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడనుంది. సదరు సమస్యను స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి కేంద్ర అధికారులతో మాట్లాడి రిటర్నింగ్ వాల్ స్థానంలో రూ.8.60 కోట్ల అంచనా వ్యయంతో 4 స్పాన్లు, 5 ఫిల్లర్లతో కూడిన సరికొత్త వయాడక్ట్ నిర్మాణానికి ఆమోదం లభించేలా కృషి చేశారు. ముందుగా ఢిల్లీ ఫైనాన్స్ విభాగం వారు కేవలం రెండు వెహికల్ అండర్ పాస్‌లకు మాత్రమే మొగ్గు చూపినప్పటికీ, రామ్మోహన్ నాయుడు కేంద్ర అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఆలయ ప్రాశస్త్యాన్ని, ఉత్తరాంధ్ర భక్తుల విశ్వాసాలను వారికి వివరించి భక్తుల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేలా ఈ 5 పిల్లర్ల వయాడక్ట్ నిర్మాణానికి తుది అనుమతులు సాధించారు. భక్తుల సౌకర్యార్థం కీలక మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి, ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, అమ్మవారి భక్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పైల బాబ్జీ, టిడిపి పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, పిఎసిఎస్ చైర్మన్ బండి రవివర్మ, నీలమణి దుర్గా ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసి, కళింగ కోమటి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ శాసనపురి మధుబాబు, రఘుబాబు, ఆర్ చలపతిరావు, ఎర్లంకి సంతోష్, శాసనపురి వెంకటరమణ,కరకవలస మన్మధరావు, శివాల చిన్నయ్య, నల్ల హరి, దోలా కుమార్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి అండగా వెల్డింగ్ యూనియన్

పాతపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



స్థానిక మండల కేంద్రానికి చెందిన వెల్డింగ్ కార్మికుడు పొట్నూరు కిరణ్ ఇటీవల ప్రమాదానికి గురై గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం మండల వెల్డింగ్ యూనియన్ సభ్యులు మంగళవారం మానవత్వంతో స్పందించి అతనికి అండగా నిలిచారు. యూనియన్ సభ్యులందరూ కలిసి సేకరించిన 20 వేల రూపాయల నగదును కిరణ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. కష్టాల్లో ఉన్న తోటి కార్మికుడిని ఆదుకోవడం తమ బాధ్యతని, ఈ సాయం అతని వైద్య ఖర్చులకు ఎంతో కొంత ఉపయోగపడుతుందని యూనియన్ ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్డింగ్ యూనియన్ నాయకులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు. యూనియన్ చేసిన ఈ ఉదారతకు స్థానికులు మరియు తోటి కార్మికులు అభినందిస్తున్నారు.

